కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో
పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్, జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డ పోతారం, జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఇఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు నమూనా భవనాన్ని పరిశీలించిన జిల్లా హౌసింగ్ పీడీ

అక్కన్నపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నమూనా భవనాన్ని జిల్లా హౌసింగ్ పీడీ పవన్ కుమార్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నమూనా భవనాన్ని త్వరలో విని యోగంలోకి తీసుకురావాలని, అవసరమైన కరెంట్ మరియు తాగునీటి సదుపాయాలను కల్పించాలని ఎంపీడీవో బానోత్ జయరాం నాయక్‌కు సూచించారు. అలాగే మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, పూర్తైన ఇళ్లు, బిల్లులు వచ్చినవి-రానివి తదితర వివరాలను హౌసింగ్ బోర్డు ఏఈ ధనలక్ష్మి నుంచి తెలుసుకున్నారు. బిల్లులు రాని లబ్దిదారులకు ఉపాధి హామీ జాబ్‌కార్డు అలర్ట్ చేయించి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బానోత్ జయరాం నాయక్, హౌసింగ్ బోర్డు ఏఈ ధనలక్ష్మి, కార్యదర్శి లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతున్న మంత్రి అజరోద్దీన్

కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం
ఎన్నికల ప్రచార సభలో మంత్రి అజరుద్దీన్

సదాశివపేట, ఫిభ్రవరి 5 (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారొద్దీన్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కోహిర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల తర ఫున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి అజరుద్దీన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన కోహిర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి జెండాను ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, నాయకులు ఉజ్వల్‌రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, పట్టణ అధ్యక్షులు శంషీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
-మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

మాట్లాడుతున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

గజ్వేల్/గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): ఎన్నికల ముందు ఆరుగ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టిదని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఇస్తానన్న కళ్యాణలక్ష్మి, తులం బంగారం ఇవ్వలేదన్నారు. తెలంగాణ కెసిఆర్ జాతిపిత ఎట్ల అవుతాడని రేవంత్‌రెడ్డి అంటున్నాడని, కెసిఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏండ్లలో గజ్వేల్‌లో తట్ట మట్టిని ఎత్తలేదని అన్నారు. రైతుబంధు డబ్బులు ఎన్నికల తర్వాత ఇస్తామని రేవంత్‌రెడ్డి జూటా మాటలు చెప్తున్నాడని, ఆయన మాటలు నమ్మే పరిస్థితిలో రైతులు లేర న్నారు. రేవంత్‌రెడ్డి హార్వర్డ్ పోయినా, అంతరిక్షం పోయినా కుక్కతోక వంకరే అని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు గాలి వీస్తుం దని చెప్పారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో అన్నివార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి
సిపి సాధన రష్మీపెరుమాళ్
సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మాట్లాడుతున్న సీపీ సాధన రష్మీ పెరుమాళ్

జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని సీపీ సాధన రష్మీపెరుమాళ్ పోలీసు అధికారులను ఆదే శించారు. సీపీ కార్యాలయంలో గురువారం కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తీవ్రమైన నేరాలు, మహిళలపై వేధింపుల కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని సూచించారు. రాత్రి సమయాల్లో దొంగత నాలు జరగకుండా బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాల గస్తీని పెంచాలని తెలిపారు. అనుమానిత వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ప్రతి గ్రామం లో పట్టణంలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వివరిం చారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద ప్రవర్తించడం తో పాటు వారి సమస్యలను తక్షణమే స్పందించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం న్యూసెన్స్ చేయడం ఈపెట్టి కేసులలో జరి మానతో పాటు జైలుశిక్ష తప్పదని తెలిపారు. అనంతరం కమిషనరేట్ పరిధిలోని వాహనాలను తనిఖీ చేశారు.

7 నుంచి 22 వరకు జిల్లాలో సిటీ పోలీసు యాక్ట్ అమలు...
సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ నెల 7వ తేదీ నుంచి 22వ తేదీ వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని సీపీ సాధన రష్మీ పెరుమాళ్ గురువారం తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరా దన్నారు. ధర్నాలు, రాల్యీలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని చెప్పారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి బెదిరింపులకు గురి చేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. నిబంధలను ఉల్లంఘించి డిజె వినియోగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

తెలంగాణలో మార్పుకోరుకుంటున్న ప్రజలు

బిఆర్ఎస్, కాంగ్రెస్ తోడుదొంగల పార్టీలు
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

రామాయంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడుదొంగల పార్టీలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. గురువారం రామాయంపేట మున్సి పల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన ఆయన సిద్దిపేట చౌరస్తాలోని వివేకానంద సర్కిల్ ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతూ కొట్లాడి తెచ్చు కున్న తెలంగాణరాష్ట్రంలో 10 సంవత్సరాలు పాలిం చిన బిఆర్ఎస్‌తోగాని, రెండున్నరేళ్లుగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీతోగాని ప్రజలకు ఒరిగిందేమి లేదని అన్నారు. మాయమాటలతో పదేళ్లు కాలం గడిపిన బిఆర్ఎస్ నాయకులు మాత్రమే కోట్లు కూడబెట్టుకు న్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అమలుకానీ హామీలుఇచ్చి ప్రజలను మోసం చేసిందని తెలిపారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అంతకుముందు పట్టణంలో బిజెపినాయకులు, కార్య కర్తలు, యువకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

బిజెపి కార్యకర్తలను బెదిరిస్తే చిప్పకూడు తినిపిస్తాం
ఎంపి రఘునందన్‌రావు

బిజెపి కార్యకర్తలను ఎవరైనా బెదిరింపులకు గురి చేస్తే...తీహార్ జైలులో చిప్పకూడు తినిపిస్తామని బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు తీవ్ర స్థాయిలో హెచ్చ రించారు. గురువారం రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన ఆయన సిద్ది పేట చౌరస్తాలోని వివేకానంద సర్కిల్ ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధం గా జరుగుతున్న ఎన్నికలలో అందరూ సమానమే నని, కాని కొందరు నాయకులు ఓటమి భయంతో బిజెపి కార్యకర్తలను, పోటీచేసే అభ్యర్థులను బెదిరి స్తున్నారని అన్నారు. బెదిరింపులకు భయపడమని, బెదిరింపులు మానుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిడ్డగా చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కారణంగానే రామాయంపేట వెనకబడిందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రామాయంపేటలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ఒకప్పుడు సమితి కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగాఉన్న రామాయం పేటను వెనుకబాటుతనానికి గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరడుగుల బుల్లెట్టు అని చెప్పుకునే హరీష్‌రావు రామాయంపేటను దత్తత తీసుకొని చేసిన అభివృద్ధి ఇదేనా... అని ప్రశ్నించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌తో రామాయంపేట రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించినా...ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చలేదన్నారు. 2009లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఉన్న సమయంలోనే రామాయం పేట నియోజకవర్గం ఎత్తివేశారని గుర్తుచేశారు. వచ్చే డీలిమిటేషన్‌లో మళ్లీ రామాయంపేట నియోజకవర్గం ఏర్పాటుకావాలంటే అది కేవలం కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపితోనే సాధ్యమన్నారు. మనకంటూ ఒక ఎమ్మెల్యే ఉంటే అభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు బిఆర్ఎస్ కారును చూసారు.. కాంగ్రెస్ చేయిని చూసారు....ఒక్కసారి బిజెపికి అవకాశం ఇచ్చి కమలం పువ్వును గెలిపించి మా పాలనా చూడాలని ప్రజలకు విన్నవించారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి, రామాయంపేట మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అభ్య ర్థులు, కార్యకార్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యం

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు ప్రభుత్వ భూముల సంరక్షణను సక్రమంగా చేపట్టాలని సిద్ది పేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. గురువారం సిద్దిపేట ఐడీఓసీ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి గ్రామాలు, మండలాలు, డివిజన్ల వారీగా వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా భూ భారతి దరఖాస్తులు తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ లాగిన్ వరకు పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణపై సమీక్షించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థ అత్యంత కీలక మైందని పేర్కొన్నారు. భూ సంబంధిత సమస్యలు ప్రజలు ఎక్కువగా ఎదుర్కొనే సమస్యలలో ఒకటని తెలిపారు. భూపరిపాలనలో పారదర్శకత, జవాబు దారితనం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలుచేసి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని తెలి పారు. చట్టం ప్రకారం భూభారతి పెండింగ్ దర ఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, క్షేత్రస్థాయి లో పరిశీలనచేసి అన్ని స్థాయిలలో వేగంగా పరి ష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. దీంతో రెవెన్యూ వ్యవస్థపై ప్రజలలో గౌరవం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని, ఆర్ఓఆర్, 1బి తదితర అన్ని రకాల రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదే శించారు.

త్వరలో డిప్యూటీ తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, ఈడి యం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

సత్యసాయి రథోత్సవానికి ఘనస్వాగతం..

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి రథోత్సవం పెద్ద శంకరంపేటకు చేరుకోవడంతో గురువారం సాయంత్రం తిరుమలాపూర్ వద్ద పట్టణ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలి కారు. అనంతరం భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన సత్యసాయి రథోత్సవం ముందు భజనలు కీర్తనలు పాడుతూ తిరుమలాపూర్ నుండి పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, గాంధీ చౌరస్తా ల మీద ప్రియాంక కాలనీ వరకు రథోత్సవం ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు ప రథోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. సత్య సాయి సేవ సమితి బాధ్యులు మారుతి రావు పాటిల్. కుమ్మరి మల్లేశం. విట్టల్ గౌడ్. అశోక్, గాండ్ల వీరన్న. రాజేశ్వరి. రాణి. శోభారాణి అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

వైభవంగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం...

పాపన్నపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. పాపన్నపేటలోని ప్రధాన కూడలి చౌరస్తాలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఉదయం అభిషేక సేవలు, చందనోత్సవం, స్వామివారికి చంద్రంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు చెరువుపల్లి విశ్వనాథ శర్మ, దిగంబర శర్మ, నవీన్ శర్మల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. క్షేత్రపాలకులు కాలభైరవ స్వామి, ప్రధాన ఆలయంలో ప్రసన్నాంజనేయ స్వామి వారలను వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ప్రత్యేక విశేష పూజలు, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రథమ వార్షికోత్సవం సందర్భం గా ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాన్ని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రసన్న ఆంజనేయ స్వామి ని దర్శించుకుని తీర్థ అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కుకునూరి నరేందర్ రెడ్డి, తూర్పు రాజారాం తూర్పు రాజారాం, రాయిణి గారి సుభాష్ చంద్రర్ గౌడ్ లు అన్నదానం నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు

పురపోరులో సామాజిక మాధ్యమాలకు ప్రాధాన్యం

* అరచేతిలో ప్రచారాస్త్రం..
* తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం..!
* స్మార్ట్ ప్రచారంతో దూసుకెళ్తున్న అభ్యర్థులు
* సోషల్ మీడియా నిర్వహణకు ప్రత్యేక బృందాలు

సంగారెడ్డి బ్యురో, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల్లోనవిజయమే లక్ష్యంగా బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారంలో వారి కార్యకర్తలు మొబైల్ ఫోన్లను ప్రచారాస్త్రంగా మార్చుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 19 మునిసిపాలిటీలు ఉన్నాయి. 403 వార్డులు, 1,662 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ ఎంఐఎం, సీపీఎం, సీపీఐ, జనసేన, బీఎస్పీ, ఆప్, ఎఐఎఫ్బీ, స్వతంత్రులు సైతం.. ప్రచారాలు సాగిస్తూన్నారు. అన్ని వార్డుల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్య ర్థులు పోటీలో ఉన్నారు. వీరికి దీటుగా ప్రధాన పార్టీల రెబల్స్, స్వతంత్రులు బరిలో నిలిచారు. కాంగ్రెస్ మినహా బీఆర్ఎస్, బీజేపీలు అభ్యర్థుల ఖరారు. ప్రక్రియను పూర్తిచేయడంతో ఎన్నికల ప్రచా రం జోరందుకున్నది. అభ్యర్థులు సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా డిజిటల్ ప్రచారానికి పెద్దపీట వేస్తున్నారు. సోషల్ మీడియాను ప్రధాన ఆయుధంగా మార్చుకుని స్మార్ట్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలపై ప్రచార వీడియోలు, పోస్టర్లు, వాయిస్ మేసేజ్లతో వి స్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తమను గెలిపిస్తే చేపట్టే అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా వీడి యోలు రూపొందించి, సోషల్ మీడియా ద్వారా ఓటర్లకు చేరవేస్తున్నారు. ఇందుకోసం సాంకేతిక అవగాహన ఉన్న యువకులతో ప్రత్యేక ప్రచార బృందాలను ఏర్పాటు చేసుకున్నారు. డిజిటల్ ప్రచారంతో ఖర్చు తక్కువ కావడంతోపాటు, ఎక్కువ మంది ఓటర్లను చేరుకునే అవకాశం లభిస్తుండడంతో అభ్యర్థులు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. మునిసి పాలిటీల్లో అక్షరాస్యులు ఎక్కువగా ఉండడం, దాదాపు కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ స్మార్ట్‌ఫోన్ ఉం డటం ఎన్నికల ప్రచారానికి అనుకూలంగా మారింది. కంప్యూటర్, మొబైల్ సాయంతో రూపొందించిన పెరిగిన అభ్యర్థుల సంఖ్య జిల్లాలోని ఐదు మునిసి పాలిటీల్లో, ఒక్కో వార్డులో ఇద్దరు ముగ్గురు అభ్య ర్థులు పోటీలో ఉన్నారు. ఈసారి స్వతంత్ర అభ్య ర్థుల సంఖ్య గణనీయంగా పెరగడం గమనార్హం. సదరు అభ్యర్థులు ప్రచారంలో భాగంగా కుల, వృత్తి సంఘాల నాయకులు, సభ్యులతో పాటు, స్థానిక పెద్దలను కలిసి మద్దతు కూడగడుతున్నారు. కార్య కర్తలకు ఉదయం, సాయంత్రం హోటళ్లల్లో భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని వార్డుల్లో మద్యం సిట్టింగ్‌లు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దేశాలను ఒకేసారి వేలాది మందికి పంపించే అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. అందు కోసం అభ్యర్థులు వార్డుల వారీగా ఓటర్ల వివరాలు, ఫోన్ నెంబర్లను సేకరించుకున్నారు. ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, ప్రతీ రోజు ప్రచార సందేశాలు, వీడియోలను షేర్ చేస్తున్నారు. మరి కొందరు అభ్యర్థులు లైవ్ వీడియోలు, వాయిస్ కాల్‌తో ప్రచారం కొనసాగిస్తున్నారు.



పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ప్రారంభిస్తున్న మల్లికార్జున్‌గౌడ్

పోస్టల్ బ్యాలట్‌ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి
పురపాలక సంఘ కమిషనర్ తాటి మల్లికార్జున్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి, ప్రభాతవార్త : రెండవ విడత మున్సి పల్ ఎన్నికల్లో భాగంగా గురువారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కమిషనర్ తాటి మల్లికార్జున్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు తమ ఓటుహక్కును సులభంగా వినియోగించుకునేందుకు ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన ఎన్నికల డ్యూటీ సిబ్బంది ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి : గంప శ్రీనివాస్

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :

జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దోషులను కఠినం గా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తణుకు ఆంజనేయులు డిమాండ్ చేశారు. రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన సంఘటను వారు గురువారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిద్దిపేటలో వారు మాట్లాడారు. మహాత్మాగాంధీ అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులు అలాంటి మహనీయుని విగ్రహాన్ని కొందరూ గుర్తు తెలియని దుండగుల ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేయ డం మాత్రమే కాదని దేశ గౌరవాన్ని కోట్లాది భారతీయుల మనోభావా లను దెబ్బతీయడమేనని తెలిపారు. సంఘటనకు పాల్పడిన దుండగు లను సిసిటివి పుటేజీ ఆధారంగా లేదా సాక్ష్యాధారాల ద్వారా వెంటనే గుర్తించాలన్నారు. దేశభక్తిని కించపరిచేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకండా విగ్రహ వద్ద సరైన భద్రత లేదా నిఘా ఏర్పాటు చేయా లన్నారు. శాంతియుత సమాజంలో ఇలాంటి విద్రోహ చర్యలకు చోటు లేదన్నారు. పోలీసులు వెంటనే స్పందించి 24 గంటల్లో దోషులను పట్టుకొని శిక్షించాలని లేనట్లయితే శాంతియుత నిరసనలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు అయిత రత్నాకర్,డాక్టర్ మాంకాల నవీన్‌కుమార్, మాంకాల నాగరాణి, హేమలత, మాంకాల నగేష్, హరినాథ్, ఆర్వపల్లి కిరణ్, గంప కృష్ణమూర్తి, శివకుమార్, లత, నాగమణి, వనజ, సంతోష్, శశాంక్, కృష్ణవేణి, బాలరాజేశం వీరేశం తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో యువకుడి ఆత్మహత్య

వెల్దుర్తి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలంలోని బస్వాపూర్ గ్రామం లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. కుటుంబీకుల పోలీసుల కథలు ప్రకారం...బస్వాపూర్ గ్రామా నికి చెందిన మాదరబోయిన మైపాల్(35) వ్యవసాయ కూలీ పనుల

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నరసింహబస్తీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ వై. అమృత తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

అంబర్‌పేట నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిధులతో అంబర్‌పేట నియోజకవర్గం నల్లకుంట డివిజన్ వెంకటేశ్వర్‌నగర్ బస్తీలో రూ. 22.50లక్షలు, నరసింహబస్తీలో రూ.22.25 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ వై.అమృతతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంకటేశ్వరనగర్ బస్తీ, నర్సింహాబస్తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను ఆప్యాయతంగా పలకరించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను ఆయా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సర్కిల్ 42 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, డిఈ ప్రవీణ్, ఏఈ రోహిత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ జోష్ ,సీనియర్ బిజెపి నాయకులు శ్యామ్ రాజ్, భువనగిరి సురేష్ యాదవ్, మధుసూదన్ యాదవ్, రామ్ జగదీష్ ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కె.లక్ష్మణ్ కుమార్, మహేష్ ముదిరాజ్, జె కే బాబు, కిషోర్, అర్జున్ మాచర్ల, మల్లికార్జున్,జ్యోతి, అనురాధ, జిహెచ్ఎంసి అధికారులు,జలమండలి అధికారు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పనే లక్ష్యం : కార్పొరేటర్

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ప్రజావసరాలు మేరకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని లోతుకుంట సాయినగర్ కాలనీలో 22 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసుఉలు జిఎస్ఆర్ మూర్తి, పద్మావతి, జ్యోతి, మధుసూదన్, సూర్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగింపును ప్రారంభించిన కార్పొరేటర్

అల్వాల్ సర్కిల్‌లోని పరిధిలోని చినరాయుని చెరువు, కొత్త చెరువు, మోత్కుల కుంట చెరువులులో గుర్రపు డెక్క తొలగింపును ప్రారంభించినట్లు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 27లక్షలు వ్యయంతో చేపట్టునన్న పనులు ద్వారా దోమలు బెడద నుంచి ప్రజలకు ఉపసమనం లభించనున్నదని పేర్కొన్నారు.

సామాజిక భవనంలో ఆసుపత్రి ఏర్పాటును ఆపండి -జోనల్ కమిషనర్‌కు వినతి

అల్వాల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: వెంకటాపురం అంబేద్కర్ సామాజిక భవంలో ఆసుపత్రి ఏర్పాటును ఆపాలని కోరుతూ మల్కాజిగిరి జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్‌కు అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందించారు. పేద బలహీన వర్గాల ప్రజల అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతున్న భవనంలో ఆసుపత్రి ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రభత్వ కార్యాలయాలులో అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ప్రజా ఆమోదం మేరకే చర్యలు చేపడతామని ఈ సంద్భంగా జోనల్ కమీషనర్ వారికి హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసి బోగేశ్వర్ సంఘం ప్రతినిధులు అరవింద్ కుమార్, ప్రేమ్ కుమార్, రమేష్, శరణ గిరి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జన గణనలో కులగణన సమగ్ర చర్చ

జాతీయ జన గణనలో కులగణన సమగ్ర చర్చ" లో పాల్గొన్న మేకల రాములు యాదవ్, రవి యాదవ్, రమేష్ యాదవ్, కిరణ్ యాదవ్ తదితరులు

చిక్కడపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో గురువారం జరిగిన "జాతీయ జన గణనలో కులగణన సమగ్ర చర్చ" రౌండ్ టేబుల్ సమావేశానికి జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఘనంగా హాజరై తన మద్దతును ప్రకటించింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో జరిగిన ఈ మేధో మథన సదస్సులో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ యాదవ్, గ్రేటర్ అధ్యక్షుడు రవి యాదవ్, ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు మార్క రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్ లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల ప్రయోజనాలను విస్మరించడం అన్యాయమని, తక్షణమే కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం , స్థానిక సంస్థల్లో సరైన ప్రాతినిధ్యం కోసం తెలంగాణ జాగృతి చేపడుతున్న ఈ పోరాటంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ట్రాఫిక్ ఎసిపి శంకరరాజు

బేగంపేట ఫిభ్రవరి 5,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,ప్రమాదాల నివారణకు సహకరించాలని తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు.గురువారం బేగంపేట పరిధిలోని ఎయిర్‌టెల్ ఉద్యోగులకు ట్రాఫిక్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు.తమ స్వంత బద్రత తో పాటు ఇతర రహదారి వినియోగదారుల భద్రతను కాపాడుకోవాలంటే ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవిం గ్,హెల్మెట్, సీటు బెల్టు లేకుండా వాహనాలు నడపడం,డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకం వల్ల కలిగే ప్రమాదాలు,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం,లైన్ డిసిప్లేన్ పాటించకపోవడం వల్లనే ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి హీరో మోటార్స్ తరుపున సాదిక్,ప్రవీణ్, ఎయిర్‌టెల్ సీఈఓ అజయ్ అనంత్ పద్మనాభన్,నోడల్ హెడ్ గీత,నోడల్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ ట్రాఫిక్ అవగా హన కార్యక్ర మాన్ని జూమ్ వేదిక ద్వారా లైవ్ ప్రసారం చేసి ఆంధ్రప్రదేశ్,తెలంగాణా రాష్ట్రాలకు చెందిన 2వేల మంది వీక్షించారు.

ఎల్వీ ప్రసాద్‌లో చెక్ రిపబ్లిక్ శిశువుకు పునర్జన్మ

- అరుదైన కంటి శస్త్రచికిత్స విజయవంతం

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః

పుట్టుకతో రెండు కళ్లు కనిపించని పసివాడికి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వైద్యులు వెలుగులు పంచారు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన మూడు నెలల బాలుడు ఇమాద్ అరుదైన కంటి సమస్య అయిన 'పీటర్స్ అనోమలీ' సమస్యతో బాధపడుతుండగా నగరంలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలను ఆశయించారు. వైద్యులు రెండు కళ్లకు నల్లగుడ్డు మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. ఈ సమస్య కారణంగా కనుపాపలు పూర్తిగా తెల్లగా ఉండి, చూపు లేకుండా పోయింది. బాలుడి రెండు కళ్లను పరిశీలించిన వైద్యులు రెండు కళ్లకు కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (నల్ల గుడ్డు మార్పిడి శస్త్రచికిత్స) నిర్వహించారు. ఎడమ కన్ను మరింత క్లిష్టంగా ఉండటంతో అందులో గ్లకోమా(కంటి ఒత్తిడి) సమస్య ఉన్నట్లు గుర్తించారు. దీనిని అదుపు చేసేందుకు ట్రాన్స్‌స్క్లెరల్ సైక్లోఫోటోకోగ్యులేషన్ అనే పద్ధతిని, మందులను ఉపయోగించారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న శిశువులో స్పష్టమైన మార్పు కనిపించింది. బాలుడు వస్తువులను గుర్తుపట్టడం, చూపును స్థిరంగా ఉంచడం వంటి సానుకూల లక్షణాలు కనిపించాయన్నారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు చెందిన పీడియాట్రిక్

డాక్టర్ మురళీధర్ రామప్ప

కార్నియా నిపుణులు డాక్టర్ మురళీధర్ రామప్ప మాట్లాడుతూ పీటర్స్ అనోమలీ వంటి క్లిష్టమైన సమస్యల్లో ఫలితాలను కచ్చితంగా చెప్పలేమన్నారు. సరైన సమయంలో శస్త్రచికిత్స చేయడం, నిరంతర పర్యవేక్షణ ద్వారా చూపు వచ్చే అవకాశాలు మెరుగుపరిచాయన్నారు. శిశువు ఎదుగుదలలో చూపు మెరుగుపడటానికి ఇది ఎంతో కీలకమైన సమయం అన్నారు. బాలుడి తల్లిదండ్రులు ఈ సందర్భంగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. డాక్టర్ మురళీధర్ రామప్ప గత రెండు దశాబ్దాలుగా యూరోపకి పైగా దేశాల నుంచి వచ్చిన ఇటువంటి క్లిష్టమైన కేసులకు విజయవంతంగా చికిత్స చేశారు.

శృంగేరి శంకరమఠంలో హరికథా మహోత్సవాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: హరికథా భాగవతార్ స్వాములపల్లి చిరంజీవాచార్యులు సీతాకళ్యాణం అంశం పై హరికథా కాలక్షేపం భక్తులను, కళాభిమానులను మంత్రముగ్ధులను చేసింది. గురువారం నల్లకుంట లోని శృంగేరి శంకరమఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని 'హరికథా మహోత్సవాల'లో భాగంగా హరికథా భాగవతార్ స్వాములపల్లి చిరంజీవాచార్యులు(నిజామాబాద్) భాగవతార్‌చే సీతాకళ్యాణం హరికథాగానం అద్భుతంగా సాగింది. తమ అనర్గళ ప్రసంగంతో, మధురమైన గానంతో సీతారాముల కళ్యాణ ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. భక్తి రసం ఉట్టిపడేలా సాగిన ఈ హరికథలో చిరంజీవాచార్యులు రామాయణంలోని విశేషాలను, వివరిస్తూ శ్రోతలను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. కథా గమనంలో ఆయన ప్రదర్శించిన అభినయం, సందర్భోచిత సంభాషణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి చివరగా

హరికథాగానం నిర్వహిస్తున్న చిరంజీవాచార్యులు

సీతారాముల కళ్యాణ వైభవాన్ని వర్ణించిన తీరుతో ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి. రమణాచారి, సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, దూరదర్శన్ విశ్రాంత అదనపు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రేవూరి అనంత పద్మనాభ రావు, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పాల్గొని హరికథా గానాన్ని తిలకించి, భాగవతార్ ని ఘనంగా సత్కరించారు.

రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు రూ.25వేల కోట్లు కేటాయించాలి : బిసి సంఘం నేతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు 25వేల కోట్ల నిధులు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం బిసి భవన్‌లో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు బిసి సంఘాల నేతలు పెద్దఎత్తున జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బి.సి ఐఖ్య వేదిక అధ్యక్షుడు జి.అనంతయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో బిసి సంఘాల నేతలు నీల వెంకటేష్, రాజేందర్, సాయిబాబా, శివ యదాబ్, అంజిగౌడ్ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో వాగ్దానం ప్రకారం బి.సి. రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిందని ధ్వజమెత్తారు. బి.సి రిజర్వేషన్ మా హక్కు అని, మీరు పెట్టె బిక్షా కాదన్నారు.చట్టసభలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో యేటా 25వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించారని, అయితే ఇంతవరకు 10వేల కోట్లకు మించి కేటాయించడం లేదని విమర్శించారు.గత రెండు సంవ

బిసి భవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న బిసి సంఘాల నేతలు జి.అనంతయ్య, నీల వెంకటేష్, రాజేందర్, సాయిబాబా తదితరులు

త్సరముగా బీసీ సంక్షేమ అభివృద్ధి కుంటుపడిందన్నారు. బిసిల కోసం కొత్త పథకాలు లేవు. ఫీజులు, స్కాలర్‌షిప్‌లు చెల్లించడం లేదన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడం లేదు. ఒక హాస్టల్ బిల్డింగ్ కానీ, గురుకుల పాఠశాల బిల్లులు గాని చెల్లించడంలేదని అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42 శాతంకు పెంచుతామని వాగ్దానం చేసి పెంచలేదని విమర్శించారు. పేరుకి బీసీ సంక్షేమ శాఖ అని, దీనికి కమిషనర్, సెక్రెటరీ వంటి కీలక పదవుల్లో బీసీని నియమించలేదన్నారు. బీసీలను విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో అణచివేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బాకి రవి, రవికుమార్, బలరాం, గోపి, వంశీ పాల్గొన్నారు.

ముగ్ధమనోహరం నియతి కూచిపూడి నాట్యవిన్యాసం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : అక్షద స్కూల్ ఆఫ్ పెర్ఫామింగ్ ఆర్ట్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ప్రముఖ నాట్యగురువు నిహంత్రిరెడ్డి శిష్యురాలు నియతి నితిన్ కూచిపూడి రంగప్రవేశ నాట్యవిన్యాసం ముగ్ధమనోహరంగా సాగి హాజరైన అశేష ప్రేక్షకులను, కళాప్రియులను తన్మయుల్ని చేసింది. నియతి అద్భుత ఆంగికం, అభినయవాచకంతో అద్భుత హావభావాలను శృతి లయల విన్యాసంతో అభినయించి రంగప్రవేశంలోనే తన ప్రతిభను చాటు కుంది. ప్రార్థనాగీతం అనంతరం కళాకారిణి నియతి ముందుగా తన ప్రదర్శనను సంప్రదాయ ప్రార్థనా నృత్యాంశం హంసధ్వనిరాగం ఆదితాళంలో పద్మభూషణ్ వెంపటి చినసత్యం నృత్యరూపకల్పన చేసిన గజవదనామేడువే గౌరీతనయాతో ప్రారంభించి, గురు నిహంత్రిరెడ్డి నృత్యదర్శకత్వంలో రూపొందిన రాగమాలిక ఆదితాళంలో కూర్చిన దుర్గాతరగం జయజయదుర్గే, సిద్ధేంద్రయోగి విరచిత భైరవిరాగం, మిశ్రఛాపు తాళంలో కూర్చిన భామాకలాపం ప్రవేశదరువు తదితర పలుఅంశాలను అత్యంత అద్భుతంగా నర్తించి మంత్రముగ్ధులను చేసింది. గురువు నిహంత్రిరెడ్డి, రేణుకాప్రసాద్‌లు నట్టువాంగం, శ్వేతప్రసాద్ గాత్రం, శ్రీధరాచార్య మృదంగం, అనిల్ వయోలిన్, శ్రీకాంత్ తబ

నియతి కూచిపూడి రంగప్రవేశంలో దృశ్యం

ల, ఉమా వెంకటేశ్వర్లు వేణువుతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జి.వి. అన్నారావు, ప్రభానటరాజ్, గురువు నిహంత్రిరెడ్డి, నియతి తల్లిదండ్రులు,అమ్మమ్మ, తాత, నాయనమ్మ తాత తదితరులు నియతిని ఎంతగానో అభినందించి శుభాశీస్సులంద జేసి మున్ముందు గొప్ప నాట్యకళాకారిణిగా ఖ్యాతినా ర్జించాలని ఆకాంక్షించి గురువు నిహంత్రిరెడ్డిని ఘనంగా సత్కరించారు.

తప్పిపోయిన బాలుడిని అప్పగించిన పోలీసులు

తప్పిపోయిన బాలుడిని తల్లికి అప్పగిస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : తప్పిపోయిన బాలుడి ఆచూకిని కనుగొని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించిన సంఘటన గురువారం ఫలక్‌నుమా పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం...ఫలక్‌నుమా తీగలకుంట ప్రాంతానికి చెందిన ఖాజా అబ్దుల్ నజీర్, ఆరీఫా బేగంల కుమారుడు ఖాజా అబ్దుల్ ఖాదర్ (3) ఇంట్లోంచి ఆడుకుంటూ వెళ్ళి కనిపించకుండా పోయాడు. బాలుడి కోసం సమీప బస్తీలలో గాలించిన కుటుంబ సభ్యులు ఫలితం లేకపోవటంతో సాయంత్రం 5.50 గంటల ప్రాంతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఇన్‌స్పెక్టర్ సీతయ్య, ఎస్సై హనీ నా, సిబ్బందిని రంగంలోకి దించారు. సమీప సీసీటీవీ కెమెరాలను శోధించారు. గంట వ్యవధిలో బాలుడిని క్షేమంగా కనుగొన్నారు. తల్లిదండ్రులకు సమాచారం అం దించారు. బాలుడి క్షేమంగా తల్లి ఆరీఫా బేగంకు అప్ప గించారు. కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రముఖ విద్యాసంస్థలతో వీ హబ్ ఒప్పందం

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః తెలంగాణ వ్యాప్తంగా క్యాంపస్ టు కెరీర్ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు 20 విద్యాసంస్థలతో వీ హబ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొంది. విద్యా-ఉపాధి వ్యవస్థల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వీ హబ్ సీఈఓ సీతా పల్లచోళ్ల తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. యువత సాధికారత, విద్య, వర్క్‌ఫోర్స్ తదితర అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఒప్పందం కుదుర్చు కున్న వాటిలో మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఆర్‌బీవీఆర్‌ఆర్ మహిళల ఫార్మసీ కళాశాల, వీరనారి చాకలి ఇల్లమ్మ మహిళా విశ్వవిద్యాలయం, విద్య జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ముఫఖం జా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, సెంట్ జోసెఫ్ డిగ్రీ పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, టోలిచౌకి, కోనేరు లక్ష్మయ్య ఎ డ్యుకేషన్ ఫౌండేషన్, హైదరాబాద్, ఆర్‌బీవీఆర్‌ఆర్ మహిళల కళాశాల, సెంట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్, సెంట్ ఫ్రాన్సిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ కాలేజ్ ఆఫ్‌లా, వోక్సెన్ యూనివర్శిటీ - స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ డిజైన్,గులాం అహ్మద్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్,అమ్జద్ అలీఖాన్ కాలేజ్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ప్రభు త్వ మహిళా డిగ్రీ కళాశాల, బేగంపేట, శ్రీనిధి యూనివర్శిటీ, సెంట్ జోసెఫ్ డిగ్రీ పీజీ కాలేజ్, కింగ్ కోటి కళాశాలలున్నాయి.

బసవతారకంలో తమిళనాడు ప్రభుత్వ వైద్యులకు ఆంకాలజీలో శిక్షణ

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః

బంజారాహిల్స్‌లోని బసతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రిలో గురువారం తమిళనాడులోని ప్రభుత్వ వైద్యశాలలలో పనిచేస్తున్న సర్జికల్ ఆంకాలజిస్టుల బృందానికి ప్రత్యేక సర్జికల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తమిళనాడు ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ (జైకా) సంయుక్తంగా తమిళనాడులో అంటువ్యాధి కాని వ్యాధుల నివారణ, నియంత్రణ ప్రాజెక్ట్ టిఎన్ఎన్‌సిడి (ఆంకాలజీ) ప్రాజెక్ట్ కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాన్సర్ నియంత్రణలో నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గైనకాలజికల్ ఆంకాలజీలో అధునాతన శస్త్రచికిత్స మార్గదర్శకత్వాన్ని అందించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన సర్జికల్ ఆంకాలజిస్టులు, అనస్థీషియాలజిస్టులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొని ఇక్కడ శిక్షణ పొందారు. బసతారకం ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, డాక్టర్ ఆర్. రాజగోపాలన్, డాక్టర్ జీబా ఉసోఫీ, డాక్టర్ రాహుల్ సూరపనేని, డాక్టర్ బసంత్ రాయాని, డాక్టర్ విభ నాయక్ మార్గదర్శకత్వం వహించారు. శస్త్రచికితలో కచ్చితత్వాన్ని పెంచడం,

శిక్షణ కోసం వచ్చిన తమిళనాడు ప్రభుత్వ వైద్యులు.

సరైన నిర్ణయాలు తీసుకోవడం, వివిధ గైనకాలజికల్ క్యాన్సర్ల కోసం ప్రోటోకాల్‌లను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై శిక్షణా కార్యక్రమంలో వివరించారు. శిక్షణా కార్యక్రమానికి నేతృత్వం వహించిన డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆంకాలజిస్టులకు అధునాతన నైపుణ్యాలను అందించడం ద్వారా, తమిళనాడు వ్యాప్తంగా ఉన్న వేలాది మంది పేద రోగులకు మెరుగైన ఫలితాలను అందించగలమని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆంకాలజీ విద్యను ముందుకు తీసుకెళ్లడానికి, ఉన్నత నాణ్యత గల క్యాన్సర్ సంరక్షణ దేశంలోని ప్రతి మూలకు చేరేలా చూడటానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు.

క్రైస్తవులపై దాడులు అరికట్టి, రక్షణ చట్టం కల్పించాలి : వరప్రసాదరావు

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా క్రైస్తవులు, పాస్టర్లు, చర్చిలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, క్రైస్తవులకు మత స్వేచ్ఛ, హక్కుల రక్షణ చట్టం కల్పించాలని నేషనల్ దళిత్ క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు పెరికె వర ప్రసాదరావు, ఇండియన్ క్రిస్టియన్ ఫోర్స్ అధ్యక్షుడు ప్రసంగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి ఎస్సీ హోదా కల్పించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నప్పటికి ఇంతవరకు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించకపోవడం అన్యాయమని, సిక్కు, బౌద్ధమతం తీసుకున్నవారికి ఎస్సీ హోదా కల్పించి, క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించకపోవడం దారుణమన్నారు. 1996లో నాటి ప్రధాని పి.వి.నరసింహరావు పార్లమెంట్‌లో బిల్లు పెట్టారని, సాంకేతిక లోపాలు ఉన్నాయని చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి, ఎన్.చంద్రబాబునాయుడు అసెంబ్లీలో బిల్లు పెట్టి

సమావేశంలో మాట్లాడుతున్న పెరికె వరప్రసాదరావు

ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టి ఎస్సీ హోదా కల్పించడానికి బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పదివేల క్రిస్టియన్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, క్రైస్తవులకు నాలుగు ఎమ్మెల్సీ పదవులు కేటాయించాలని, 4 ఛైర్మన్ పదవులు ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘాల ప్రతినిధులు శ్యామ్ అబ్రహం, వినయ్‌కుమార్, సైదా తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో వడ్డెరులు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి : మంజాల రమేష్

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: వడ్డెరులకు రాష్ట్ర ప్రభుత్వం అమల

ములుగు సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలి

-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటుపల్లి సుధాకర్

ములుగు, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటుపల్లి సుధాకర్ అన్నారు. గురువారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రమైన ములుగు సబ్‌స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సకాలంలో జీతాలు రాక ఈఎంఐ లోన్‌లు అధిక వడ్డీలు కట్టాల్సి వస్తుందని చెప్పారు. ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు చెల్లించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ సహాయకార్యదర్శి చంద్రం, సాత్విక్ ఠాగూర్‌నాయక్, లైన్‌మెన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా : సర్పంచ్

గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ గొల్లపల్లి పద్మఆంజనేయులు

కొమురవెల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు అన్నారు. కొమురవెల్లి గ్రామసభ గురువారం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు, విద్యుత్ దీపాలు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్‌వాడీ ఇతర భవన నిర్మాణాలు పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రజల సహకారం ఉంటేనే గ్రామం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్ పోలు శ్రీనివాస్

కోహెడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో రూ. 10 లక్షలతో నిర్మించి తలపెట్టిన ప్రహరీగోడ నిర్మాణానికి సర్పంచ్ పోలు శ్రీనివాస్ గురువారం భూమి పూజ చేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ద్వారా రూ. 10 లక్షలతో నిర్మించి తలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. రెండు పాఠశాలలో ప్రహరీగోడ నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మంజూరు చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్ల తిరుపతిరెడ్డి, పిఆర్ఏఈ సాయిపవన్, కార్యదర్శి జగన్మోహన్, వార్డు సభ్యులు చిట్యాల సంపత్, బండి స్వాతిక, భూపతి,జాగిరి లక్ష్మీనారాయణ, బస్వ రాజ్ జ్యోతి, చిట్యాల శ్రీకాంత్, సుందరగిరి దేవస్థాన కమిటీ డైరెక్టర్ బూర వీరేశం, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు ముంజ శివసాయిగౌడ్, నాయకులు వేముల చక్రపాణి,చిగురు వెంకటరెడ్డి, ఎడమల తిరుపతిరెడ్డి, వేముల శ్రీధర్, మల్యాల శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకల రఘుపతిరెడ్డి, ముంజ వెంకటస్వామి, చిట్యాల పర్శరాములు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణీలకు చీర సారె పంపిణీ

టేక్మాల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని దాదాయపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామసర్పంచ్ నరసింహారావు దేస్‌పాండే ఆధ్వర్యంలో గర్భిణీలకు చీరసారెల పంపిణీ చేశారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ, సంప్రదాయబద్ధంగా సీమంత వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పసుపు, కుంకుమ, పూలు,గాజులు, చీరలతో సత్కరించి, పోషకాహారాలను సర్పంచ్ అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణీలు తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన బిడ్డల కోసం పౌష్టికమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ వేడుకలతో పాటు గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు, సలహాలు తెలియజేశారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామంలో ఈనెల 7వ తేదీ శనివారం ఆధ్య ఐ కేర్ ఆసుపత్రి హైదరాబాద్ డాక్టర్ పల్లవి గుప్తారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ కొండగళ్ల గణేష్ తెలిపారు. గురువారం కంటి వైద్య శిబిరంకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ మాట్లాడుతూ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.ప్రశాంత్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పులి రాజు, వంగ మంజుల, జి.మహేష్, కె.రజిత శ్రీనివాస్, పి.మౌనిక నర్సింలు పాల్గొన్నారు.

ఎపిఎంకు సమ్మె నోటీసు అందజేత

మిరుదొడ్డి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వివోఏల జిల్లా కార్యదర్శి యమూనా, మహేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఈనెల 12న నిర్వహించే సమ్మెకు నోటీసును ఎపిఎం లక్ష్మీ నరసమ్మకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బకాయిలుఉన్న శ్రీనిధి ఇన్సెంటివ్ వెంటనే గ్రామ సంఘాలకు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం నుంచి రూ.3 వేల వేతనాన్ని ఇచ్చి ప్రతి గ్రామ సంఘానికి ట్యాబు నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ హామీప్రకారం వివోఏలకు ప్రతినెల రూ.20 వేల వేతనం చెల్లించాలన్నారు. రూ.20లక్షల సాధారణ బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ సంఘాల గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వివోఏ వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలన్నారు. సామాజిక భద్రత కల్పిస్తూ ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు స్కీం కార్మికులతో సహాకార్మికులకు జాతీయస్థాయిలో కనీస వేతనం అందిం చాలన్నారు. కార్యక్రమంలో వివోఏలు స్వప్న, వెంకటలక్ష్మీ, భూపాల్, జమున, రవళి, మానస,బుజ్జమ్మ, ప్రియాంక, భాగ్య, మైపాల్ పాల్గొన్నారు.

ఎపిఎం లక్ష్మీనరసమ్మకు సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతువేదికలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 14నుండి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు ఈనెల 17 వరకు నాలుగు రోజులు పాటు నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, ఫైర్, పారెస్ట్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, రహదారి సౌకర్యాలు పకడ్బందీగా కల్పించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక పారిశుధ్య పనులుచేపట్టాలని పేర్కొన్నారు. కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరలో మధ్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బండ్ల ఊరేగింపు సమయంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పర్యవేక్షించి ఎడ్లబండ్లను వరుస క్రమంలో పంపాలన్నారు.గుండంలో క్లోరినేషన్‌ను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని జాతర సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు.బండ్లు తిరుగు సమయంలో అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యదర్శులను నియమించి శాంతి భద్రతలను పరిశీలిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి కుమార్, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, వైద్యాధికారి శపియుద్దిన్, ఎంపీవో జాకీర్ హుసెన్, ఆలయ కమిటీ అధ్యక్షులు పరమేశ్వర రెడ్డి, సభ్యులు రాయిని మధు సూధన్, రాజశేఖర్‌రెడ్డి, కందుకూరి రవిందర్, ఎర్రం రమేశ్, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, ప్రభులు సార్, మురళీగౌడ్, కిషన్ రావు, బేతయ్య, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుదాస్

రామకోటి రామరాజు కృషి అమోఘం : ఈవో

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గురువారం భద్రాచల దేవస్థానం నూతన ఈవో దామోదర్‌రావుకు రామకోటి పుస్తకాన్ని అందజేయడంతో పాటు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈవో దామోదర్‌రావు మాట్లాడుతూ రామ నామం అమోఘమని, ప్రతి ఒక్కరూ రామకోటి వ్రాసి భక్తిని చాటుకోవాలన్నారు. గత 30 సంవత్సరాలుగా లక్షలాది మంది భక్తులచే రామ నామాన్ని లిఖింపజేస్తున్న రామరాజు కృషి, పట్టుదల అమోఘమని అన్నారు. నేటి యువతకు ఆదర్శప్రాయం రామరాజు సేవలు అని కొనియాడారు.

పెంపుడు జంతువుల సంరక్షణపై అవగాహన

చౌటకూర్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పెంపుడు జంతువుల సంరక్షణపై అవగాహన కల్పించారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలను పురస్కరించుకుని పశుసంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ ఆదిత్యవర్మ విద్యార్థులకు సమగ్ర అవగాహన పెంపొందించారు. జంతువుల నుండి మనుషులకు సోకే వ్యాధుల గురించి తెలియజేశారు. రేబిస్ వ్యాధి (కుక్కకాటు)కు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ విశాల్ మాట్లాడుతూ పెంపుడు జంతువులు పెంపునకు అవసరమైన మెళకువలు, టీకాల గురించి వివరించారు. ఎండకాలంలో పెంపుడు జంతువులకు తాగునీరు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఇన్చార్జి ఎంఈవో అనురాధ, పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపైన అవగాహన

అల్లాదుర్గం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలంలోని రాంపూర్ గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం - పోష్‌యాక్ట్‌పైన వర్క్‌షాప్, అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడం, చట్టాలపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే లైంగిక వేధింపుల నుంచి రక్షణకు పోష్ యాక్ట్ ఎంతో కీలకమన్నారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం, లోకల్ కమిటీ పాత్ర ఫిర్యాదు చేసే విధానం, అలాగే మహిళలు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉపయోగపడే సీబాక్స్ పోర్టల్ గురించి సవివరంగా వివరించారు. మహిళలు భయపడకుండా తమ హక్కుల కోసం ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ జి సాయిలు, పంచాయతీ కార్యదర్శి తుకారం, వార్డ్ మెంబర్ సభ్యులు ఎం.ప్రవీణ్‌గౌడ్, టి నవీన్, టి వెంకటేశం, మొగులమ్మ, ఏ లావణ్య, బేగరి సాయిలు, అంగన్‌వాడి టీచర్లు సైదాబేగం, ప్రమీల, ఆయాలు బీపాషా, శ్యామల, ఆశ వర్కర్ బి లక్ష్మి, ఏఎన్ఎం షేక్ హసీనా, గ్రామస్తులుపాల్గొరు.

పట్టణంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ ఫిబ్రవరి 5(ప్రభాతవార్త): మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు గురువారం పట్టణంలోనీ పలు వార్డులలో ఇంటింటికి తిరిగి టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్ పాల్గొన్నారు. 15వవార్డ్ బసవేశ్వర్ వీధి, 28వ వార్డ్ అర్యనగర్ వార్డులలో ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు ఉల్లిగడ్డల పద్మ, మడపతి శివకుమార్ లతోపాటు బిఆర్ఎస్ నాయకులు, నగేష్ శ్రీకాంత్, రాములు యాకూబ్, ఆర్.సుభాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

అల్లాదుర్గం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండలానికి చెందిన కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ 25 మంది లబ్ధిదారులకుగాను రూ. 25 లక్షల 2,900 మంజూరైనట్లు తహశీల్దార్ మల్లయ్య అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు.అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకొని పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద కుటుంబానికి చెందిన ఆడ పిల్లల వివాహానికి సహాయం అందించాలనే ఉద్యేశంతో కల్యాణలక్ష్మీ పథకం కింద నిధులను మంజూరు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, పలు గ్రామాల సర్పంచ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఫోన్లు అప్పగింత...

పాపన్నపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ఇటీవల పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ సాగర్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 13 ఫోన్లో ను బాధితులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ ప్రాంతాలలో 475 ఫోన్లు పోగొట్టుకోగా, ఇప్పటికీ 439 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. కాగా చరవాణిల విలువ 2లక్షల ముప్పై ఏడువేల రూపాయలు అని వెల్లడించారు.

ఫోన్‌లు అప్పగిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్



ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న చౌటి జగదీశ్వర్ తదితరులు

8వ వార్డు అభివృద్ధి చేయడమే లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చౌటి జగదీశ్వర్

నర్సాపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి చౌటి జగదీశ్వర్ అన్నారు. గురువారం చౌటి జగదీశ్వర్ ఇంటింటికి తిరిగి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున ప్రజలు కౌన్సిలర్‌గా గెలిపించినట్లయితే వార్డులోని అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రజలు అత్యధికంగా చేతి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి చౌటి జగదీశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాధవి జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

2వ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా

కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుధీర్ కుమార్‌గౌడ్

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుధీర్ కుమార్‌గౌడ్

నర్సాపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ప్రజాసమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని అందుకే రాజకీయాల్లోకి వచ్చానని రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుధీర్‌కుమార్ అన్నారు. గురువారం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుకు ఓటువేసి గెలిపించాలని వార్డు ప్రజలను అభ్య ర్థించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ 2వ వార్డులో ఏ సమస్యలున్న పరిష్కరించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ సహకారంతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి వార్డును మరింత అభివృద్ధి పదంలో తీసుకు వెళ్తానన్నారు. ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్‌గా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుధీర్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తొంట వినయ్‌కుమార్

ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తొంట వినయ్‌కుమార్

నర్సాపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వవార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధిచేసి చూపిస్తానని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తొంట వినయ్‌కుమార్ అన్నారు. గురువారం 11వ వార్డ్‌లో అభ్యర్థి తొంట వినయ్‌కుమార్‌తో పాటు నాయకులు జ్ఞానేశ్వర్‌గుప్త, మాజీ మెంబర్ నాగరాజుగౌడ్, శ్రవన్‌కుమార్ ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా తొంట వినయ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో 11వ వార్డులో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. అంతేగాక వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేశ్, కార్యకర్తలు ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

నర్సాపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామ జెడ్ పిహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్ ఈటూరి వర్ష సుదీప్ భూమి పూజ చేశారు. రెండు పాఠశాలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మంజూరైన 8 లక్షల నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం చేయడానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వర్ష సుదీప్ మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు ఎంతో సౌకర్యం కలుగుతుందన్నారు. అంతేగాక సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రామ పంచాయతీ భవనానికి, తాగునీటికి బోర్ల మరమ్మతులు పైప్‌లైన్‌ల పునరుద్ధరణ, వీధిదీపాల ఏర్పాటు, ఆరోగ్యకేంద్రంలో ప్లంబింగ్‌వర్క్స్, హనుమాన్ ఆలయంలో నీటి సదుపాయం, చెత్త బండిని ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్,గ్రామ ఉపసర్పంచ్ మరిగింది వీరేశం, పిఆర్ఏఈ, ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ వర్ష సుదీప్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్

కుకునూరుపల్లి పిహెచ్‌సిలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి : సర్పంచ్

కొండపాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలందరు అరోగ్యంగా ఉంటారని సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అన్నారు. గురువారం కుకునూరుపల్లి ప్రాథమిక అరోగ్య కేంద్రంలోని 108 సిబ్బంది ఫిర్యాదుమేరకు ఆమె స్పందించి డోజర్‌తో పిహెచ్‌సి చుట్టుపక్కల ఉన్న పిచ్చిమొక్కలను, గడ్డిని తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిహెచ్‌సిలోని సిబ్బందికి, రోగులకు ఇబ్బంది కలగకుండా శుభ్రం చేయించడం జరిగిందన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమన్నారు. పిహెచ్‌సి అభివృద్ధికి, వివిధ రకాల సమస్యలతో పిహెచ్‌సికి వచ్చె వారికి సరైన వైద్యం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్కి ప్రేమలత స్వామి, 108సిబ్బంది వంశి, భాను, రాజు, కారోబార్ శ్రీధర్ పాల్గొన్నారు.

ఎదుగుదల లేని వరి పంటల పరిశీలన



చౌడునేలలో సాగుచేసిన వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : అధిక ఎరువుల వినియోగం వరి పంటల ఏకసాగు విధానం పునరుద్ధరణ పాటించకపోవడం వంటి పద్ధతుల వల్ల నేలలు రోజు రోజుకూ చౌడుగా మారడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనాథ్ అన్నారు. మండల పరిధిలోని వెల్కటూర్‌లో చౌడు కారణంగా ఎదుగుదల లేని వరి పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. చౌడుగా మారిన నేలలు పంట సాగుకు అంత అనుకూలంగా ఉండవన్నారు. సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక నష్టాల పాలుకావడం జరుగుతుందని చెప్పారు. మంచి నేల యాజామాన్య పద్ధతులు పాటించి నేలసారం క్షీణించకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. మంచి నేల యాజమాన్యం రైతులకు అధిక దిగుబడులు ఇస్తాయన్నారు. చౌడు నేలలను రసాయనాలు, కండీశ్నర్లు, ఎరువుల ద్వారా అధిగమించలేమన్నారు. వేరు వ్యవస్థ చుట్టూ ఉన్న లవణాలను తొలగించడం ద్వారానే నేలను మునపటిలాగా తిరిగి పొందవచ్చు అన్నారు. చౌడు నేలల నివారణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. చౌడును తగ్గించుకుంటే మేలైన దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వాహనాలతో పెట్రోల్ భారం తగ్గుతుంది : సర్పంచ్

ములుగు, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త): దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ వాహనాలు అందుబాటులోకి రావడంతో ప్రజలపై పెట్రోల్ భారం తగ్గి డబ్బులు ఆదా అవుతున్నాయని సింగన్నగూడ గ్రామ సర్పంచ్ నాగరాణి స్వామిగ

కొనసాగుతున్న దేవీభాగవత పురాణం

సదాశివపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

సదాశివపేటమండలం తంగడపల్లిగ్రామంలో వెలిసినటువంటి శ్రీకోటిబిల్వ లింగేశ్వర మఠం, గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం, జంగమయ్య గుట్ట క్షేత్ర 30వ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 2న పూజాకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులోభాగంగా ఉదయం చండీహవనము సాయంకాలము డాక్టర్ మహంతయ్యస్వామిచే శ్రీదేవీ భాగవత పురాణము నిర్వహించడం జరుగుతుంది. పురాణ కార్యక్రమంలో ఆసరాప్రాంగణంలో సదాశివపేట మండలంలోని పలు గ్రామాలు నిత్యం పాల్గొంటున్నారు. పురాణ కార్యక్రమం ఎంతో అద్భుతంగా ఉందని భక్తులు కొనియాడారు. ఈనాటి శ్రీదేవీభాగవతపురాణ ప్రవచన కార్యక్రమంలో వీర శైవసమాజం, చౌకీమట్టం, సదాశివపేట, పొట్లూరు, తుమ్మలపల్లి, తంగడ పల్లి, సూరారం, అంకెనపల్లి పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

పదవ వార్డులో బిజెపి అభ్యర్థి ఇంటింటి ప్రచారం

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి అభ్యర్థి చంద్రశేఖర్

సదాశివపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

సదాశివపేటలోని పదవవార్డు బిజెపి అభ్యర్థి చంద్రశేఖర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ.. సదాశివ పేట మున్సిపల్ ఎన్నికలలో పదవవార్డు నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మీ అమూల్యమైన ఓటును కమలంగుర్తుకు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని వార్డు ప్రజలను ఆయన వేడుకున్నారు. వార్డులోని ప్రజలను ఇంటింటికి వెళ్లి ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

నేటి నుండి సింగూరు గురుకులంలో తాలుకా స్థాయి సిఎం కప్ క్రీడలు

పుల్‌కల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

పుల్కల్ మండలం సింగూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 6,7వ తేదీల్లో తాలుకాస్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు నిర్వ హించనున్నారు. ఇందుకు సింగూరు గురుకుల పాఠశాల క్రీడా మైదానాన్ని ఎంపిక చేశారు. రెండు రోజుల పాటు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ ఇతర క్రీడలు జరుగనున్నాయి. మొదటిరోజున బాలికలకు, రెండవరోజున బాలురకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని పుల్కల్ తహసీల్దార్ కృష్ణ తెలిపారు. ఈ క్రీడోత్సవాలకు బాలికలు 450, బాలురు 450 మంది తరలిరానున్నారని, వారికి భోజనవసతిని ఏర్పాటుచేయడం జరిగిం దన్నారు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల నుండి అండర్ 14, 18 బాలబాలికలు రానున్నారు. బాలికలకు మొదటిరోజున ఉదయం నుండి సాయంత్రం వరకు క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు నిర్వహించనున్నారని తహసీల్దారు కృష్ణ తెలిపారు.

అభివృద్ధి కావలంటే కాంగ్రెస్‌కే ఓటు వేయాలి

పులిమామిడి మమతారాజు ఇంటింటి ప్రచారం

సదాశివపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమతారాజు ఇంటింటిప్రచారం నిర్వహిస్తూ చెయ్యి గుర్తుకు ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి పులిమామిడి మమతారాజు మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తామని, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి సహాయసహకారాలతో ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమపథకాలను అర్హులైనవారికి అందేలా చూస్తామని, వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు, వార్డ్ ఇంచార్జి బింబాదర్ చారి, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, మహిళలు, నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

-జోగిపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అనిల్‌కుమార్

అవగాహన కల్పిస్తున్న జోగిపే సిఐ అనిల్‌కుమార్

జోగిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని జోగిపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. గురువారం జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలబరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా అభ్యర్థులు ఖర్చు పరిమితిలోపే పెట్టాలన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావర ణంలో ప్రచారకార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో ఎన్నికల పరిశీలకులు పి.శ్రీనివాస్, డిటి అనుదీప్, ఎంపిడివో రాజేశ్‌కుమార్, నోడల్ ఆఫీసర్ బిక్షపతి, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన హైదర్ ఎక్బాల్

హైదర్ ఎక్బాల్‌కు కండువా కప్పుతున్న హరీష్‌రావు

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

గజ్వేల్ పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు గులాం హైదర్ ఎక్బాల్ గురువారం మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీష్‌రావు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నాయకులు రాధాకృష్ణశర్మ, గుంటుకు మల్లేశం, జకియొద్దీన్, విరాసత్‌అలీ, అజీజ్, యూసుఫ్, రహీం, నవాజ్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపు మాదే..

-3, 4 వార్డులో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులు గెలిచి చరిత్ర సృష్టిస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, 8వ వార్డు అభ్యర్థి నగేష్ షెట్కార్ అన్నారు. గురు వారం నారాయణఖేడ్ పట్టణంలోని 3వ వార్డు, 4వ వార్డుల్లో ఇంటింటికీ కలియ తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి తామే చేశామని, ఇక ముందు కూడా మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అవినీతిరహిత పాలనే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన అన్నారు. గడిచిన పదేళ్ళలో బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. అప్పుడు ఏమీచేయని ప్రభుత్వం ఇప్పుడు గెలిచి మాత్రం ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు మరిన్ని నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని సుందరీకరణ చేస్తానని ఆయన అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 3వ వార్డు నుండి మఠం శైలజ ఆనంద్, నాలుగో వార్డు మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్‌లను అధిక మెజార్టీతో గెలిపిం చాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నగేష్ షెట్కార్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కోసమే ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, శాసనసభ్యులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్ట ణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి కంకణ బద్ధులమై ఉన్నామని పేర్కొన్నారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ షెట్కార్,

ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మఠం ఆనంద్, దారం శంకర్, భూమయ్య, రామచంద్ర, సత్యనారాయణ, శెట్టి శంకర్, వాసవి శేఖర్, విద్యాసాగర్‌లతో పాటు సుమారుగా 100 మంది ప్రచారంలో పాల్గొన్నారు.

కేంద్రం ఉపాధిహామీకి బడ్జెట్ కేటాయించాలి

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నర్సిములు

సదాశివపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

కేంద్రప్రభుత్వం కార్మిక, కర్షక హక్కులను తొలగించిందని, కార్పొరేట్ శక్తులకు ఊడిగంచేసే పద్ధతులు మానుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సదాశివపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. సదాశివపేట మండలం, మద్దికుంట గ్రామంలో ఉపాధిపని ప్రదేశాన్ని పర్యటించి కూలీల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఎం.నర్సిములు మాట్లాడుతూ.. మోడీ కార్మికవ్యతిరేక విధానాలపై కార్మికలోకం ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. బడ్జెట్‌ను సవరించి మూడులక్షలకోట్లు కేటాయించా లని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులందరూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపుని చ్చారు. ధరలను పెంచుతూ ప్రజలందరిపై భారాలు మోపుతున్న ప్రభుత్వా లకు బుద్ధిచెప్పాలని సమస్త ప్రజానీకం దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.ఏశోబు, సహాయ కార్యదర్శి డి.కుమార్, రాములు, జనార్ధన్, చంద్రమౌళిస్వామి, మోహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వినోద, సరోజన, రాసమ్మ, నుస్రత్, మొగు లమ్మ, చంద్రశేఖర్, బాలయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

సంతతో ఆర్థికాభివృద్ధి చెందాలి

చిట్కుల్‌లో సంతను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

చిలిపిచెడ్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

చిట్కుల్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన సంత ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి గ్రామప్రజల నుండి విశేషస్పందన లభించింది. ఈసంత ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిట్కుల్ సర్పంచి రాములు, ఉపసర్పంచి, ఎంపిపో తిరుపతి, గ్రామపెద్దలు విష్ణు వర్ధన్‌రెడ్డి, విట్టల్‌రెడ్డి, కిష్టారెడ్డి, మాజీసర్పంచి, మాజీ ఎంపిటిసి, రైతులు, గ్రామస్థులు అలాగే సమీప గ్రామపంచాయతీల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంత ప్రారంభం వల్ల రైతులకు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించే అవకాశం లభించడంతో పాటు, గ్రామ ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలి పారు. గ్రామప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు ఒకేచోట అందు బాటులోకి రావడంవల్ల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిదిశగా మరోముందడుగుగా నిలిచే ఈసంతను విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామపంచాయతీ ప్రతినిధులు, అధికారులు, సహకరిం చిన గ్రామస్థులందరికీ అభినందనలు తెలిపారు.

లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దుచేయాలి

-ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

-సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు

జోగిపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానలను విరమించుకోవాలని కార్మికులకు రక్షణకవచంలా ఉన్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. గురువారం జోగిపేటలో సమ్మె బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు హాని కలిగించే లేబర్‌కోడ్స్‌ను అమలు లోకి తెస్తున్నారని, ఇవి కార్మికులకు చేటుచేసేవిగా ఉన్నాయని అన్నారు. కార్మికులను కష్టజీవులను, పేదప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ రకంగా ఆలోచించడంలేదని, ఇది చాలా దుర్మార్గమని, కార్మికులంతా ఏకమై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని జిల్లా కార్యదర్శి జి.సాయిలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, పుల్కల్ మండల నాయకులు క్రిష్ణ, రాములు, వెంకటేశం, ప్రభాకర్, అంజన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళాసమైక్య భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గ్రామాలలో మహిళా సమైక్య భవనాలకు 10లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరిగింది కావున గురువారం మహిళాసమైక్య భవనానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారత, స్వయం ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలకు ఈభవనం సహకరిస్తుందని స్థానిక మహిళాసంఘాల సభ్యులు, గ్రామప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని పిహెచ్‌సిని సందర్శించి రోగులతో మాట్లాడి అలాగే ఆసుపత్రి వైద్యులతో మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు తుర్కపల్లి గ్రామసర్పంచి ప్రతాపరెడ్డి, ప్రభుత్వాధికారులు, తుర్కపల్లి గ్రామప్రజలు, వార్డుసభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

-కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శేట్కర్ ఆధ్వర్యంలో, పట్టణంలోని 7వ వార్డు శాస్త్రినగర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొండి సాయిలుతో పాటు ఆయన అనుచరులు సుమారు 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తామంతా కలిసి పనిచేస్తామని నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. వారితో పిసిసి సభ్యులు కె.శ్రీనివాస్, నాగ్రెసం పటేల్, యాదగిరి తదితరులు ఉన్నారు.

పెట్టుబడిదారుల కోసమే లేబర్ కోడ్‌లు..

-సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య

గుమ్మడిదల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో కార్మిక వర్గం ఐక్యంగా కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి ఉరి తాళ్లు అయిన లేబర్ కోడ్స్ తక్షణమే రద్దుచేయాలని, తెగించి పోరాడాలని, 12న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, కూలీలు కలిసి చేస్తున్న మహత్తరమైన పోరాటమని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య అన్నారు. బొంతపల్లిలో ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని జరిగిన సమ్మె సదస్సుకు కె.రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీధర్‌రావు అధ్యక్షతన టిఐడిసి జనరల్‌సెక్రెటరీ వెంకటేశ్వర్లు, డక్కన్ ఆటోయూనియన్ నాయకులు శ్రీనివాస్, న్యూల్యాండ్ యూనియన్ నాయకులు రవి, సిఐటియు నాయకులు నరసింహగౌడ్, జగన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

మెదక్ జిల్లా, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఎంపిడివో దామోదర్ తెలిపారు. గురువారం చిన్నశంకరంపేటలోని మండలప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో సోషల్ ఆడిట్ సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో చేపట్టిన ప్రతి అభి వృద్ధి పనిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, చేసిన అభివృద్ధి పనులు, కూలీల వివరాల లెక్కలను రికార్డులలో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపివో రాజ్‌కుమార్, నాగరాజు, అనిల్, సంజీవ, పాండు ఆయా గ్రామాల ఉపాధిహామీ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిఎం కప్ పోటీలు

క్రీడలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

నారాయణఖేడ్ మండలపరిధిలోని జుక్కల్ శివా రులోగల రెసిడెన్షియల్ కళాశాలలో గురువారం తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక దృష్టితో ప్రతి నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహించి ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపే విధంగా ఉండాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సిఎంకప్ పోటీలను నిర్వహిం చడంతో గురువారం నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గంలో గతంలో కూడా ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని, మా ఎస్జిఎఫ్ పోటీల లో కూడా ఎంతోమంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని, ప్రతి ఒక్కరూ చదువుతోపాటు కొంత సమయం క్రీడలకు సమయం ఇవ్వాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. నియోజకవర్గానికి అతి త్వరలోనే ఇండోర్, ఔట్‌డోర్ క్రీడలను మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం యువత అభివృద్ధికి కట్టుబడి ఉందని ఇలాంటి కార్యక్రమాలు స్థానిక ప్రతిభాపాటవాలను ప్రోత్సహిస్తాయని చెప్పారు. విద్య, క్రీడలు, ఆరో గ్యాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అందరూపాల్గొని విజయంసాధించాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎమ్మా ర్వో, ఎంపిడివో, ఎంఈఓ, పిడిలు ఉపాధ్యాయు లు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గతంలోనే అక్కడ కురుమ సంఘం భవనం తర్వాతనే హనుమాన్ దేవాలయ నిర్మాణం

-కరికె సత్యనారాయణ, ఊరెళ్ళ యాదగిరి

సమావేశంలో మాట్లాడుతున్న కురుమ సంఘం నాయకులు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

కురుమ సంఘం భవనం ఏర్పాటు చేసిన తర్వాతనే హనుమాన్ ఆలయాన్ని నిర్మించడం జరిగిందని, చాలా రోజుల నుండి అక్కడ కురుమ సంఘ భవనం ఉందని, అన్ని కులసంఘాల భవనాలు ఉన్నట్టే కురుమ సంఘం భవనాన్ని ఏర్పాటు చేసుకున్నామని రామచంద్రాపురం కురుమసంఘం నాయకులు కరికె సత్యనారాయణ, ఊరెళ్ళ యాదగిరి లు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్‌లో ఆలయ భూమిలో కురుమ సంఘం భవనాన్ని నిర్మిస్తున్నారంటూ ఓవర్గంవారు చేసిన ఆరోపణలను ఖండిస్తూ గురువారం విలేకరుల సమావేశంలో రామచంద్రాపురం కురుమ సంఘం సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ.. 197374 సంవత్సరంలో బిహెచ్ఈఎల్, ఇక్రిశాట్ వారికి మందుమూల గ్రామం భూములు విలీనమవడంతో రామచంద్రాపురం గ్రామంలో ప్లాట్లను కేటాయించిందన్నారు. రామచంద్రాపురంలో ప్రస్తుతం 400 కురుమ సంఘం కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. 130 గజాల స్థలంలో అప్పట్లోనే కురుమ సంఘం భవనాన్ని ఏర్పాటు చేసి సమావేశాలు జరిగేవనీ తెలిపారు. దీని పక్కనే హనుమాన్ ఆలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. 130 గజాల స్థలంలో ఉన్న పాత భవనాన్ని తొలగించి నూతన కురుమ సంఘం భవనాన్ని నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందరికి ఉపయోగపడేలా సామూహిక భవనం ఏర్పాటు చేద్దామంటే ఓవర్గంవారు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. అనవసరంగా లేనిపోని ఆరోపణలుచేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరిం చారు. సమావేశంలో కురుమ సంఘం సభ్యులు గోవింద్, ఐలేష్, తొంట కృష్ణకాంత్, తొంట నరసింహ, ఆలూరి గోపాలకృష్ణ, ఎలవర్తి మల్లేష్, ఊరెళ్ళ రాజు, కరికె నరసింహ, పొద్దుటూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళాసంఘాలకు ప్రభుత్వం పెద్దపీట

మహిళాసంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

అల్లాదుర్గం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

మహిళా స్వయంసంఘాలను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ముప్పారం గ్రామ సర్పంచి కవిత అన్నారు. మడల పరిధిలోని ముప్పారం గ్రామానికి మంజూరైన మహిళాసమాఖ్య భవన నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మితో కలిసి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడులతూ గ్రామ స్థాయిలో శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలనే ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మహిళా సాధికారత, ఆర్థిక స్వతంత్రతను పెంచడ మే ప్రధానలక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో వేదప్రకాశ్‌రెడ్డి, పిఆర్ ఏఇ రమేష్, ఏపిఎం రుక్మిణి, మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్, మహిళాసంఘం సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగప్ప, విఠల్, బాల్యనాయక్, రాజు తది తరులు పాల్గొన్నారు.

నేను పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటాను

-బిఆర్ఎస్ అభ్యర్థిని ఉల్లిగడ్డ ఛాయాశాంతకుమార్

ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న దృశ్యం

సదాశివపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థిని ఉల్లిగడ్డ ఛాయాశాంతకుమార్ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి అంటే కెసిఆర్ ప్రభుత్వంలోని చింత ప్రభాకర్ నాయకత్వంలోనే జరిగిందని, నాసేవలను గుర్తించి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ 14వ వార్డు అభ్యర్థినిగా నాకు టికెట్ ఇచ్చారని, నాపై ఉంచిన వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా వార్డు ప్రజల ఆశీస్సులతో గెలిచి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోండి

-కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సింధు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలోనే గురువారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి, అవే అంశాలపై మరింతవేగంగా చర్యలుతీసుకోవాలని కోరు తూ సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమీక్ష చేసి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు.

ఖేడ్‌లో బిఆర్ఎస్ ప్రచారపు జోరు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 7,12,13, వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటువేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, మాజీ జడ్పిచైర్మన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి కోరారు. 7వవార్డు అభ్యర